# మంచు లోయ

బమ్మి రమేష్‌బాబు


**చలికాలంలో అరకువ్యాలీ మంచులోగిలిలా వుంది.**
**ఈ కొండలోయల్లో ఆమె ఒక సుడిగాలిలా వుంది.**
**ఆమెను చూశాకా నాలో ఎక్కడో దాగివున్న మనిషితనం నిదురలేస్తున్నది.**

- ఈ చెట్లు, పొడుగాటి నీడలు, చల్లని పువ్వులూ, వాటి పరిమళమూ- అన్నీ నా కోసమే అనిపించే రోజు ఇన్నాళ్ళ తర్వాత తారసపడినట్టుగా వుంది. ఇంతకాలం నేను కఠినమైన నిశ్శబ్దానికే అలవాటు పడ్డాను. కానీ ఇక్కడి ఆకాశం నన్ను నిశ్శబ్దంగా వుండనివ్వడం లేదు. నీడలా, చల్లగా, లోతుగా నన్నెవరో తట్టిలేపుతున్నట్టే వుంది. ఈ పొగమంచు లోయలో ఎవరినైనా కావిలించుకుని గట్టిగా ఏడవాలనిపిస్తోంది, నవ్వాలనిపిస్తోంది.

ఎంత ఒంటరితనం నాది? ఇన్నాళ్ళూ ఈ ఒంటరితనాన్ని ఎలా భరించాను నేను?

నగరంలో, దయార్ద్రమైనదేదీ మచ్చుకు కూడా కానరాని జనారణ్యంలో బతికాను. అక్కడ ఆ జీవితంలో ఎలాంటి ఆటుపోటులూ లేవు. రోజూ ఒకే రకపు దైనందిన వ్యాపకం- వార్తలు రాస్తూ, చదువుతూ, రాస్తూ, టీలు తాగుతూ- రోజూ ఒకే రకమైన వ్యవహార శైలి. ఎప్పుడో, ఏ అర్ధరాత్రో రూముకి చేరుకుని, భోజనం చేయాలన్న కోరిక కూడా చచ్చిపోయి- నిస్సత్తువగా చాపమీదకి వాలిపోయే జీవితం నాది. నా నవనాడులనూ కుంగదీసిన బాధకీ, నరాలన్నీ పెకలించుకుపోయిన రోతకీ కారణాలు ఇవీ అని నేను ఏనాడూ నిర్ధారించుకోలేదు. అంతా ఒకేఒక సుదీర్ఘమైన నిస్త్రాణలోకి కూరుకుపోయాను.

నా భాష ఇక్కడెవరికీ అర్థం కాదు. ఇక్కడి యంత్రాల భాష నాకు అర్థం కాలేదు. నేను కోరుకునే స్వస్థానపు ప్రశాంతి నగరంలో నాకు దొరకలేదు. అదొక తాత్కాలిక మజిలీ గానే భావించాను. నా మనసుకు నచ్చే పాటని విన్పించే ప్రదేశాన్ని నేను వెదుకుతూనే వున్నాను, వెదుకుతూనే వున్నాను.




నేను కోరుకునే స్వస్థానపు ప్రశాంతి నగరంలో నాకు దొరకలేదు.
ఇది కేవలం నాకు తాత్కాలిక మజిలీ గానే భావించాను.
నామనసుకు నచ్చే పాటని విన్పించే ప్రదేశాన్ని నేను
అన్వేషిస్తూనే వున్నాను.

నాది విప్పారే స్వభావం కాదు. నాలోకి నేను ముకిళించుకు పోతాను. ఎవరైనా నన్ను కదిలించబోతే, తాకబోతే నాలోకి నేను పారిపోయి తలుపులు మూసుకుంటాను. ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే- నా ఒంటరితనానికి మూలం నాలోనే వుంది. ఎప్పుడూ బిడియపడే నా మనసులోనే వుంది. అందుకే నా సహోద్యోగులైన ఆడపిల్లలు నన్ను పల్కరించబోయినప్పుడల్లా నేను ముఖం తిప్పుకునే వాణ్ణి. వాళ్ళ ముఖాలలోకి నేరుగా చూడాలంటే నాకు చాతనయ్యేది కాదు. చిన్నప్పటినుంచీ నేను అలాగే పెరిగాను. అలాగే మిగిలాను.

అలాంటి నన్ను. ఒంటరితనపు నన్ను- జలపాతంలోకి తోసేసినట్టుగా వుందిప్పుడు. ఎంత సముదాయించుకున్నా ఊపిరి ఆడడం లేదు. నిరంతరం నా మనసు ఆమె స్మరణలోకి లీనమవుతోంది.

ఇంతకీ ఎవరామె? ఇలాంటి అనేకానేక ప్రశ్నలకి నేరుగా జవాబు చెప్పలేకనే కదా ఇంత ఆత్మగత ప్రసంగం!

నిజానికి ఆమె గురించి తెలుసుకోవాలన్న కుతూహలం కూడా నాకు లే ఎదురుపడ్డాక నన్ను నేనే శోధించదలుచుకున్నాను-అంతే!

ఆమెను సీతాకోక చిలుకతో పోల్చవచ్చునేమో. ఆ సీతాకోకచిలుక ఎగురుతూ వచ్చి అనామక గడ్డిపువ్వులాంటి నా మీద వాలివుండవచ్చు. ఆనా ఆ గడ్డిపువ్వు ఎంతగా మురిసిపోతోందో మీకు చెప్పలేను నేను.

ఈనాటికి సరిగ్గా పదిరోజుల క్రితం నేనీ కొండప్రాంతానికి వచ్చాను. వ రాలేదు. నా ప్రాణమిత్రుడు శ్రీవాత్సవ వెంటవచ్చాను. శ్రీవాత్సవకి పెళ్ళయింది. ప్రేమ జంట. ఆ జంట విహారయాత్రకి బయలుదేరింది. చిరకా త్వపు చనువుతో నన్నూ తోడురమ్మని బలవంతం చేస్తే వాళ్ళ వెంట వచ్చాను. హనీమూన్. నాకు మాత్రం ఒక అన్వేషణ.

గడగడలాడించే చలికాలంలో అరకువ్యాలీకి రావడం ఒక అనుభ ఇక్కడికివచ్చాకా, ముందే బుక్ చేసుకున్న కాటేజీలలోకి దిగాము. శ్రీవా జీవితంలోకి రేణుక ప్రవేశించింది. నేను వాళ్ళ వెంట రానంటే శ్రీవాత్సవే రేణుకా అంగీకరించలేదు.

"ముగ్గురం వెళ్ళాల్సిందే, లేద టూర్‌ప్రోగ్రాం కాన్సిల్ చేసేద్దాం" మంకుపట్టు పట్టింది. నేనూ రాక తప్పలేదు

'ఆమె' అని నేను ఇంతకు ముందు వర సంబోధిస్తూ వచ్చిన వ్యక్తి రేణుక కాదు కరుణ.

ఆమెని కరుణ అని ఊరికే చెప్తే సరిపోద నిజంగా ఆమె కారుణ్యరేఖ. అరకువ్యాలీల మేం దిగిన కాటేజీకి ఎదురుగా వున్న పూరిళ్ల ఆమె నివాసం. ఆమె నివసించే ఇంటిని పూరిల్లని సంబోధించడం కష్టంగానే వుంది నాకు. నేనైతే ఈ కొండ ప్రాంతమే ఆమె సొంతమని చెప్పగలను. ఈ కొండలోయలకి మల్లే నన్ను కూడా ఆమెకి సమర్పించుకోవాలనే కదా ఇంత సంఘర్షిస్తున్నది.

కాటేజీలకి దగ్గరలోనే మంచి హోటళ్ళు నాలుగైదు వున్నాయి. భోజనానికి లోటులేదు. కూడా తీసుకెళ్ళిన ఫ్లాస్కు మమ్మల్ని ఎంతగానో ఆదుకుందని చెప్పాలి. వేడివేడి కాఫీ దానినిండా తీసుకొచ్చుకుని చలిగాలికి వణికే మనసుని వెచ్చబరుచుకునే వాళ్ళం. రెండు రోజులు సజావుగానే, ఆనందంగానే గడిచింది. మూడోరోజు ఉదయం నుంచీ మునురు ప్రారంభమయ్యింది. ఉధృతంగా మంచుగాలులు వీచనారంభించాయి. బయటికి కదిలే మార్గమే కనిపించలేదు. కనీనం తలుపులు తెరవాలన్నా వీలుకాలేదు. అలాంటప్పుడు మాకు కరుణ ఆపద్బాంధవిలా కనిపించింది. మా ఇబ్బందిని ఆమె తనుకు తానుగా గ్రహించి సేవలందించింది. తలకి మఫ్లర్ చుట్టుకుని రెయిన్ కోటువంటి వస్త్రాన్ని వొంటినిండా కప్పుకుని ఆమె మాకు భోజనాలు తెచ్చిపెట్టేది. అలా తెచ్చిపెట్టినందుకు మా నుంచి ఎలాంటి ప్రతిఫలమూ ఆశించలేదామె. ఆమె నిజంగానే ఏమీ ఆశించడం లేదని నాకు మరీమరీ అర్ధమయ్యింది. అది ఎంత గొప్పజీవితం. నాకు ఎప్పటికీ ఎదురుకాని అరుదైన జీవితం. డబ్బుకి విలువ ఇవ్వని. డబ్బుతో కొలవలేని ఉన్నతమైన జీవితం!

మునురువాతావరణం మూడు రోజుల వరకూ వదలలేదు. పైగా మరింత పెరిగింది. ఆకాశం నుంచి వానచినుకులు కాదు. మంచుగడ్డలు కురిశాయి. అప్పుడు కరుణ సైతం హోటల్‌కి వెళ్ళే సాహసం చేయలేదు. తన ఇంట్లోనే. తనకున్న దాంట్లోనే మాకింత వండి పెట్టింది. మాకు టీలు. కాఫీలు చేసి ఫ్లాస్కులో నింపి ఇచ్చింది.


నగరాలలో, ఇసకవేస్తే రాలనంత జనం మధ్య నాకు అరుదుగా కూడా ఎదురుపడని మనిషితనం ఇక్కడ ఈ మంచులోయలో కనిపించింది. ఆమె ఎవరో, ఎక్కడి నుంచి

నాకెందుకూ? కనీసం ఇక్కడయినా నేనూ ఒక మనిషిలా ప్రవర్తించడం ...వాలి. ఆమెను గురించిన ఆరాలు తీయకూడదని, వక్రపు ఆలోచనలకు ... వుండాలని నన్ను నేను ఎంతగా కట్టుదిట్టం చేసుకున్నానో వర్ణించలేను.

...చెప్పాను కదా- నేను మహాబిడియస్తుడినని. అసలే బిడియం, ఆపైన కొత్తగా ...న జంట మధ్య వుండటం- నాకు బలే ఇబ్బందిగా వుండేది. శ్రీవాత్సవ, ... ఏకాంతానికి భంగం కలిగించకూడదని మొండిగా అనుకునేవాడిని. అందుకే ...ం వేరుగా తీసుకున్న కాటేజీలో నేనొక్కడినే వుండేవాడిని. శ్రీవాత్సవకి నా ... బాగా తెలుసు. అందుకే నన్ను దేనికీ ఎక్కువ బలవంతం చేసేవాడు కాదు. నా ...న నేను నా కాటేజీలో ఒంటరిగా కాలక్షేపం చేసేవాడిని. అప్పుడూ అప్పుడూ ...ాల వేళ, ఉదయాన్నే కాఫీ తాగేప్పుడూ నేను వాళ్ళ మధ్యకు వెళ్ళి కూర్చునే ...ని. భోజనాలప్పుడు కూడా వాళ్ళిద్దరూ ఏకాంతంగా వుండాలని ...కుంటున్నారేమోనని నాకు అనిపించేది. అందుకే నేను త్వరగానే నా భోజనాన్ని ...ించి లేచివచ్చేసే వాడిని. నన్ను వుండమని రేణుక అడుగుతున్నా ఎందుకనో ...గీకరించలేకపోయేవాడిని. తొందరగా భోజనం ముగించిన సందర్భాలలో నాకు ...్వాత కాసింత ఆకలనిపించేది. ఆకలిని దాచుకోలేక సాయంత్రమప్పుడు కొండ దిగి ...ంకుకి వెళ్ళి టిఫిన్ తిని వచ్చేవాణ్ణి.

ముసురు దినాలన్నిటా మమ్మల్ని కరుణ ఆదుకుంది. ...పరిచయం అంతటితో తెగిపోలేదు. చిరపరిచితమ...ంచే ఆదరాభిమానాలు తొందరగా పోవేమో! ...క్కడున్నన్నాళ్ళూ ఆమె మమ్మల్ని కంటికి రెప్పలా ...సూసుకుంటూనే వుంది. ఆహారాన్ని నోట ధరించిన తల్లిపక్షిలా కరుణ తరచూ మా కాటేజీలో వాలుతుండేది. వేడి వేడి అన్నమో, ఆవిర్లు చిమ్మే తేనీరో మాకు అందించి త్వరత్వరగా వెళ్ళిపోయేది. మా మధ్య సంభాషణలు కూడా అరుదే. చిరునవ్వే కళ్ళు, చిరునవ్వే పెదవులు- ఇవే మా అందరి మధ్య అనుసంధాన భాష. మనుషులు నిశ్శబ్దాన్ని అనుభవించడంలోనూ ఆనందం పొందవచ్చునని నాకు అప్పుడే అర్థమయ్యింది.

ముసురు తగ్గింది. మళ్ళీ మేం హోటల్ భోజనాలకు అలవాటుపడ్డాము. అయినా ఏ చీకటివేళనో కరుణ ఇచ్చే తేనీటి విందు కోసం నేను తపించేవాడిని. ఎంత కాద నుకున్నా మా దైనందిన ఆలోచనలన్నీ కరుణ చుట్టూ అల్లుకుపోయేవి. మాకు తెలియకుండానే మా సంభాషణలలోకి ఆమె ప్రస్తావన దొర్లిపోయేది. ఇది స్వాభావికంగా మాలో వచ్చిన మార్పు కాదు. మా లోపలి లోకాలలోకి అల్లుకుపోవడం ద్వారా కరుణ సాధించిన గెలుపు.



ఒకరోజు శ్రీవాత్సవ, రేణుక కొండల దిగువకు బయలుదేరారు. నాకు వొంట్లో నలతగా వుండడంతో 'రానని చెప్పి' కాటేజీలోనే వుండిపోయాను. మధ్యాహ్నమయ్యింది. బయట వరండాలోకి నీరెండలాంటి వెలుతురు పడుతోంది. కాటేజీ లోపల చలిగా వుంది. నేను రగ్గుని ముసుగుకప్పి పడుకుని పుస్తకం చదువుతున్నాను. కవిత్వ కన్యక సుకుమారంగా నా వేపు అడుగులు వేస్తు వస్తున్నది. నాలో కలవరపాటు. కవిత్వ పదధ్వనులు. కళ్ళు మూసుకుని ఆనందకరమైన వేదనానుభూతిని నాలోకి అనువదించుకుంటున్నాను.

దూరంనుంచి అడుగుల సవ్వడి దగ్గర దగ్గరకి చేరుతోంది. రానురాను అది మరింత నా సామీప్యానికి చేరుకుంది. ఎవ్వరో నామీద చేయివేసి మెల్లమెల్లగా తట్టిలేపుతున్నారు. కళ్ళు తెరిచాను. ఎదురుగా కరుణ. నా వేపే స్థిరంగా చూస్తో నిల్చొని వుంది. తలమీదికి కొంగుని కప్పుకుని మానవ సహజ సౌందర్యానికి ప్రతీకలా నిల్చొని నవ్వీనవ్వకుండా నవ్వుతోంది. నేను ఆశ్చర్యచకితుడ నయ్యాను. మంచం మీదే లేచి కూర్చున్నాను. దుప్పటిని భుజాల మీదుగా కప్పుకుని పుస్తకాన్ని పక్కన పెట్టి ఆమె వైపు పలకరింపుగా చూశాను.

"రండి. భోజనం చేద్దురుగాని. ఈవేళ మా ఇంట్లో వంట చేశాను మీ కోసం"

నేను కాదనలేను. కరుణ ఆహ్వానాన్ని తిరస్కరించడం ఎవరికి మాత్రం సాధ్యం?

పర్ణశాల వంటి ఆమె గృహావరణలోకి తొలిసారి అడుగుపెట్టాను. మట్టిగోడలు, నాపరాళ్ళు పరిచిన అరుగు, కొన్ని వంట పాత్రలు, ఒక మూలగా దండెం మీద వేలాడు తూ ఆమె దుస్తులు. జీవితంలోని వెలుగు చీకట్లన్నీ అక్కడే పరివేష్టించి వున్నాయి.

"కాళ్ళు కడుక్కోండి, అన్నం వడ్డిస్తాను"

ఆమె నాతోనూ, నేను ఆమెతోనూ నేరుగా మాట్లాడుకున్న మొదటి సందర్భం ఇదేనే మో! నేను కాళ్ళు కడుక్కుని వచ్చాను. ఆమె అన్నం వడ్డించింది. చిన్నప్పుడు మా అమ్మ వడ్డించిన భోజనం గుర్తుకు వచ్చింది నాకు. అచ్చంగా అలాంటి భోజనమే ఇన్నాళ్ళకి దొరికింది. అమ్మ వడ్డించిన కమ్మని కూరల వాసన చుట్టూ వ్యాపించింది. ఎంత అదృష్ట వంతుణ్ణి నేను!

ఇష్టంతో అన్నం కలుపుతూ కరుణ వేపు చూశాను- ఆమె దూరంగా గడప మీద కూర్చుని బయటికి చూస్తోంది. నాకు కావలసినవన్నీ నా దగ్గరగా అమర్చేవున్నాయి. తను నా ఎదురుగా వుంటే నేను బిడియపడతానని ఆమెకు ఎలా తెలుసూ? నాకు పరిచయమైన నాలుగు రోజుల్లోనే నా స్వభావం మొత్తాన్ని గ్రహించినట్టే ప్రవర్తిస్తోంది.

ఇదెలా సాధ్యం?

నేనెప్పుడో చదివిన ఒక నవలలోని పాత్రలా వుంది నా జీవితం. వాస్తవానికీ కలకీ మధ్య ఎక్కడో తప్పిపోయినట్టే వుంది.

ఇష్టంగా భోజనం ముగించాను. కృతజ్ఞతలు చెప్పడానికి మాటలు చాలవు. వచ్చేస్తూ మనస్ఫూర్తిగా అన్నాను: "నేను వెళ్ళిపోయేలోగా మళ్ళీ ఒకసారి నీ చేతి వంట తినిపించాలి సుమా!"

గిన్నెలు సర్దుతూ నవ్వుతూ చూసింది నావొంక, అంగీకారంగా.

నేను నా కాటేజీకి వచ్చేశాను.

అరకువ్యాలీ వచ్చి వారం రోజులు గడిచింది. శ్రీవాత్సవ, రేణుక ఈ ప్రపంచాన్ని కొత్తకళ్ళతో చూస్తున్న చిన్న పిల్లల్లా మారిపోయారు- ఆనందంగా, ఆనందంగా, ఆనందంగా వున్నారు. వాళ్ళ ఆనందం నాలోకీ అప్పుడప్పుడూ ప్రవహిస్తోంది. నేను ఎప్పుడో చదివిన నాకిష్టమైన కవి... సంపుటాలన్నీ కూడా తెచ్చుకుని మళ్ళీ చదువుతున్నాను.

కరుణ మాత్రం మా అందరిలోకీ కురుస్తూనే వుంది.

మా అందరి ఇష్టాయిష్టాలూ ఎరిగిన మనిషిలా సహకరిస్తూనే వుంది. మరీ ముఖ్యంగా రేణుకకి మంచి తోడు దొరికినట్టయ్యింది. రోజూ సాయంత్రంవేళ రేణూకి తలలో పూలు తురిమి, అలంకరించి గుసగుసలు పోయేది. శ్రీవాత్సవకి, రేణూకి ఏకాంతాన్ని కానుకగా సమర్పించి తిరిగి వెళ్ళిపోయేది.

చలివాతావరణం నా వొంటికి పడలేదు. జ్వరం తగిలి బాగా నీరసించాను. అయినా ఒక రాత్రి, బాగా చీకటి పడ్డాకా నేను కాటేజీలోంచి బయటకు వచ్చాను. మంచుతో నిండిన లోయల సౌందర్యాన్ని చూడాలని బయలుదేరాను. నాకు తోడుగా కరుణ వస్తే బావుంటుందనిపించింది.

కాటేజీ మెట్లుదిగి ఆమె ఇంటి తలుపు తట్టి విషయం చెప్పాను.

ఆమె అంగీకరించలేదు.

"మీకు జ్వరం తగ్గాకా ఈ లోయలన్నీ తిప్పుతాను. కొండలన్నీ చూపుతాను" అని వారించింది.

"ముసురు తగ్గి రెండు రోజులేనా కాలేదు. కాలిబాటలన్నీ బాగా తడితడిగా, బురద పట్టి వుంటాయి. చీకటిలో వెళ్ళటం అంత మంచిది కాదని" నచ్చచెప్పింది.

నేను అంగీకారంగా కాటేజీకి తిరిగి వచ్చాను. బయలు దేరిన ఉద్దేశం నెరవేరకపోయి నా నాకు వెలితి అనిపించలేదు. మంచులోయని పలకరించడానికి బయలుదేరి, కరుణని పలకరించి వచ్చాను. రెంటికీ పెద్ద తేడాలేదు నా దృష్టిలో.

కరుణ మాటని నేను జవదాటలేదు.

కరుణ కూడా నాకిచ్చిన మాటని మర్చిపోలేదు.

ఒక రాత్రి- లోయ అంతటా మంచు వెన్నెల కురుస్తున్న రాత్రి నా కాటేజీకి వచ్చింది. "రండి, లోయని చూపిస్తాను. కూడా రగ్గు తెచ్చుకోండి, చలిగాలి తగలకుండా వుంటుంది" అని నన్ను బయలుదేర దీసింది. నా నుదురుని తాకి జ్వరం తగ్గిందోలేదో పరీక్షించి సంతృప్తిగా నిట్టూర్చింది. ముందు తన ఇంటికి తీసుకెళ్ళి వేడివేడి తేనీరు ఇచ్చింది. తర్వాత తను చుట్టుకునే మఫ్లర్‌ని నా చేతికిచ్చి తలకి చుట్టుకోమంది.

మా అమ్మ మాటల్లాగే ఆమె మాటలూ నాకు శిరోధార్యాలు.

మేం నడుస్తున్నాం.

మహానిశ్శబ్దపు లోయ. మసకవెన్నెల, పొగలా రగులుతున్న వెన్నెల, పల్చని కొవ్వొత్తి దీపంలాంటి వెన్నెల- ఎన్ని పోలికలు చెప్పినా ఆ సౌందర్యం పట్టుబడదు గాక పట్టుబడదు. మనసులో మెత్తని ఊసులు మెదులుతున్నాయి.

లోయలో కొద్దిగా అనువైన ప్రదేశాలలో మాత్రమే కాటేజీలు వున్నాయి. కొన్ని చోట్ల

చిన్నచిన్న పూరిళ్ళు వున్నాయి. కాటేజీలలోనూ, పూరిళ్ళలోనూ దీపాలు వెలుగుతున్నాయి. మిగతా ప్రదేశమంతటా చిక్కని చీకటి వ్యాపించి వుంది. ఆ మంచు వెన్నెలలో అప్పుడప్పుడూ నా చేతిని పట్టుకుంటూ కరుణ కాలిబాట వెంట నడుస్తోంది. తనకి అలవాటైన మార్గం కావటంతో కాసింత చొరవగా అడుగులు వేస్తోంది. కొన్నిసారు తూచీతూచీ అడుగులు వేస్తోంది. కొన్నిసార్లు పరుగులాంటి నడకతో నన్ను జలపాతంలా లాక్కుని పోతోంది. అలా కొండల జారులోంచి, వాలులోంచి నడిపిస్తూ, నడిపిస్తూ- ఒక పెద్ద వృక్షం ముందు నిలబడిపోయింది.

మా శరీరాలు చల్లనైనాయి. మా వూపిరిలోకి పొగమంచు చొరబడి వణుకు పుడుతోంది. కొండవాలులో నిర్భయంగా పెరిగిన ఆ వృక్షం కింద కరుణ ఎందుకు నిలబడిపోయిందో నాకు అర్థం కాలేదు. కొన్ని క్షణాల తర్వాత నాకు మాత్రమే వినిపించేంత మెల్లగా ఇలా చెప్పుకొచ్చింది:

"ఈ చెట్టుని చూస్తే నాకు గుండెలో బాధగానూ, భయంగానూ వుంటుంది. ఈ చెట్టు కిందనే నా చెల్లి శాంత చచ్చిపోయింది. అయిదేళ్ళ క్రితం, కొందరు పిల్లలు విహారానికి వొచ్చి ఆ కాటేజీలలో దిగారు. డిసెంబర్ చివరిరోజులు. మంచు విపరీతంగా కురుస్తోంది. వచ్చిన పిల్లల్లో ఒకరికి బాగా జ్వరం వచ్చింది. ఎంతకీ జ్వరం తగ్గుముఖం పట్టలేదు. పైగా తిరగబెట్టింది. శాంతా, నేనూ కంగారుపడ్డాం. అర్ధరాత్రప్పుడు డాక్టర్‌ని తీసుకురావడానికి శాంత ఒక్కర్తే కొండదిగువకు బయలుదేరింది. అలా బయలుదేరిన మనిషి ఎంతకీ తిరిగిరాలేదు. ఆమెని వెతుకుతూ వెళ్ళిన మా నాన్న కూడా ఎంతసేపటికీ తిరిగిరాలేదు. చివరికి ఆ ఇద్దరి కోసం నేను బయలుదేరాను. తీరా ఈ చెట్టు కిందకి వచ్చాకా శవంగా మారిన నా చెల్లి, అసహాయంగా ఏడుస్తూ మిగిలిన నాన్న కనిపించారు. డాక్టర్ కోసం బయలుదేరిన శాంత ఎలా చచ్చిపోయిందో ఈ నాటికీ అంతుబట్టలేదు. దాని శరీరం నల్లగా కమిలిపోయి వుంది. పాముకాటు వల్లే చచ్చిపోయిందని చాలా మంది అన్నారు. ఏ కారణమయితేనేం, ఈ చెట్టుకిందే నా చెల్లి నాకు కాకుండాపోయింది"

ఆ చీకటిలో ఆ మాటలు చెబుతున్నప్పుడు కరుణ కళ్ళలో ఏ భావాలు సుడితిరుగుతున్నాయో నేను గుర్తించలేకపోయాను. నిజమే - ఈ కొండవాలులో ఈ చెట్టు అంతులేని రహస్యంలా, అంతుబట్టని దు:ఖంలా నిలబడివుంది.

చెట్టు కింద నుంచి కరుణ నా చేయి పట్టుకుని ముందుకి నడిచింది. కొండ కిందకి ఏటవాలుగా వుంది కాలిబాట. కాలు జారితే ప్రాణానికి హామీ లేదు. నన్ను జాగ్రత్తగా నడిపిస్తూ కరుణ ముందుకు, మున్ముందుకు సాగుతోంది.

ఇల్లు చేరుకున్నాకా, కరుణ చిదుగుల మంటల్ని రాజేసింది. ఆవిర్లు చిమ్మే వేడి వేడి టీ అందించింది. టీ తాగి వీడ్కోలు తీసుకుని కాటేజీకి తిరిగి వచ్చాను- ఒక్కణ్ణీ. వస్తున్నప్పుడు ఆమె చేతిని అందుకుని మనసారా ముద్దు పెట్టుకోవాలన్పించింది. కానీ ఆ పని చేయలేదు. ఆమె చేయి అందుకోవాలంటే ఈ లోయకి నన్ను నేను సమర్పించుకునేంత ఎదగాలి. లోయ ప్రతిధ్వనించిపోయేలా కరుణని ఎలుగెత్తి పిల్చుకోవాలి.

ఒకానొక అలౌకిక జగత్తు మంచు తెరల్లో తేలియాడుతున్నట్టే వుంది నాకు. నాకు తెలియని లోకాలకి కరుణ నడిపించుకుపోతున్నట్టే వుంది. జీవితమూ, కవిత్వమూ కలగలిసిన గొప్ప సుఖదు:ఖాల సందర్భం ఇది. ఇలాంటి అనుభవాన్ని అందుకోవడం కోసమే కదా ఇన్నినాళ్ళ నా నిరంతరాన్వేషణ.

నా జీవితంలో కొత్తపుటలు తెరుచుకుంటున్నాయి. కరుణ నా చేతిని వదిలి పెట్టినా, నేను కరుణ చేతిని వదిలిపెట్టినా - నేను ఆ లోయలోకి, పెను చీకటిలోకి జారిపోక తప్పదు. కానీ మా చేతులు విడిపోలేదు.

జీవితంలోని మలుపుల్లాగే కాలిబాట కూడా ఎన్నో మలుపులు తిరిగింది.

మలుపు మలుపునా కొన్ని ఆనందాలు, కొన్ని దు:ఖాలు.

కరుణ చిన్నతనాన్నే తల్లిని కోల్పోయింది. మృత్యువృక్షం కింద ఆమె చెల్లి చనిపోయింది. మొన్నటేడాది శీతాకాలంలో ముసలితండ్రి కూడా ఊపిరి వదిలాడు. ఇప్పుడు ఒకేఒక్క కరుణ మిగిలింది- నా లాంటి అనామక గడ్డిపువ్వుకి జీవితాన్ని దర్శింపజేయడానికి.

ఏటవాలు కాలిబాట వెంట బాగా ముందుకి నడిచాకా దూరంగా కొండచరియలు కనిపించాయి. నిటారుగా ఆకాశంవేపు గురిచూస్తున్న ఆ కొండ చరియలని చూస్తూ కరుణ కొద్దిసేపు అనిర్వచనీయంగా వుండిపోయింది. నా చేతిని పట్టుకున్న ఆమె చేతివేళ్ళ వెచ్చదనంలోంచి ఆ అనుభూతి నాలోకి ప్రవహించింది.

ఓ క్షణం తర్వాత ఇలా చెప్పింది:

"ఆ కొండ చరియల్ని చూశారా, ఎంత పొగరుగా నిల్చున్నాయో! అవంటే నా కెంత ఇష్టమో చెప్పలేను. చిన్నప్పుడు అన్నింటికన్నా ఎత్తున్న కొండచరియని ఎక్కి ఎలుగెత్తిన గొంతుతో నా పేరుని నేనే పిలిచే దాన్ని. నా అరుపు ఈ కొండలోయలో ప్రతిధ్వనించిపోయేది. ఏ అర్ధరాత్రో ఈ కొండల నెక్కి నన్నెవరేనా పెద్దగా పిలుస్తారని ఎదురు చూసే దాన్ని. అదంతా నా చిన్నతనపు అమాయకత్వం"

ఆ మాట చివర మురిపెంగా నవ్వింది కరుణ. నవ్వుతూ మురిసిపోయింది

ఆమె చూపిన కొండశిల నాకు వొట్టి కొండశిలలా కన్పించలేదు. అది అంతట్నీ వశం చేసుకోగల మహాశిఖరంలా కనిపించింది.

ఒకపక్క మృత్యువు నీడలాంటి పడగ, మరోపక్క మణిమయ కాంతుల జీవనకాంక్ష.

కొండ చరియల్ని చూసిన కళ్ళతోనే కరుణ వైపు చూశాను. ఆమె ఓ అవ కనిపించిందా క్షణాన. నిండైన యవ్వనాన్ని పోగేసుకున్న అమాయిక. నిష్క మనసు విప్పే అమాయిక.

ఆమె ఈ లోయ ఆత్మకథని చెప్పడం ఆపేసింది. సవిస్తారమైన లోయ కళ్ళ పరుచుకుని వుంది. మనసు వెచ్చగా వెలుగుతోంది. నులివెచ్చని అనుభూతుల కళ్ళలోకి నీళ్ళు చిప్పిల్లుతున్నాయి.

కొద్దిసేపు ఇద్దరం ఆ కాలిబాట పక్కనే రాళ్ళ మీద మౌనంగా కూర్చున్నాం. ద మేఘాల్ని చీలుస్తూ, చిమ్మ చీకటిని జయిస్తూ బంగారు కాంతుల వెన్నెల జారు అంతటా!

నా చేతికి వాచీ లేదు. అంతా కాలాతీతం.

గాలి తెరల్లోంచి సన్నసన్నగా సెలయేటి పాట తేలివస్తున్నది.

"చాలా పొద్దుపోయింది. రండి వెళ్దాం. మీ కోసం కొంచెం టీ వుంచాను. వెళ్దురుగాని"

కరుణ లేచింది. ఆమె వెనుకనే నేనూ. ఇద్దరం వెన రిగాం. తిరుగు ప్రయాణంలో మా చేతులు మళ్ళీ కలుసు న్నాయి. నా భుజానికి తన భుజాన్ని దరిజేర్చి మెల్లమెల్ల నడిపించుకు వచ్చింది.

ఇల్లు చేరుకున్నాకా, కరుణ చిదుగుల మంటల్ని రాజేసిం ది. ఆవిర్లు చిమ్మే వేడివేడి టీ అందించింది. టీ తాగి వీడ్కో లు తీసుకుని కాటేజీకి తిరిగి వచ్చాను-ఒక్కణ్ణీ. వస్తున్నప్పు డు ఆమె చేతిని అందుకుని మనసారా ముద్దు పెట్టుకోవాలన్పించింది. కానీ ఆ పని చేయలేదు. ఆమె చేయి అందుకోవాలంటే ఈ లోయకి నన్ను నేను సమర్పించుకునేంత ఎదగాలి. లోయ ప్రతిధ్వనించిపోయేలా కరుణని ఎలుగెత్తి పిల్చుకోవాలి.

మరుసటి రోజు ఉదయమే శ్రీవాత్సవ, రేణుక, నేను- తిరుపతికి బయలుదేరాల్సి వుంది. తెల్లారుజామున శ్రీవాత్సవ నిద్రలేపితే- "నేను తిరుపతి రావడం లేదని" చెప్పాను. ఆశ్చర్యపోయాడు.

నేను చేరుకోవాల్సిన చోటికే చేరుకున్నాను.

"ఈ చోటుని వొదులుకునేది లేదని" చెప్పాను.

శ్రీవాత్సవ బెంగగా, బాధగా చాలా హితబోధలు చేశాడు. మా ఇద్దరి సంభాషణని ఇక్కడ ప్రస్తావించదల్చుకోలేదు నేను. నా నిర్ణయాన్ని మార్చుకోలేదు కనుక అదంతా అప్రస్తుతమే. చివరికి:

"ఈ లోయలో పడి చావు" అని శపించాడు నన్ను. అతనిది ధర్మాగ్రహం. నేనర్థం చేసుకోగలను.

"ఈ లోయలో బతకమని" కొండలూ, వాగులూ, మేఘాలూ దీవిస్తున్నాయి నన్ను. ఆ దీవెనలు అతనికి అర్థం కాలేదు. గడిచిన పదిరోజుల్లోనూ నగరం వెంటాడలేదు నన్ను. ఆ బాధా, రోతా ఇప్పుడు లేవు. నేను ప్రేమించలేని యంత్రాల మోతా, యంత్రాలని పోలిన మనుషులు ఇక్కడ లేరు.

ఈ ప్రదేశం నా స్వస్థానంలా నన్ను లాలిస్తోంది.

నా భాష కరుణకి అర్థమవుతోంది. లోయ అంతటా పరుచుకున్న జీవనమాధుర్యం నాకు అందుతోంది. అలవోకగా నాలోంచి పాటలేవో పుట్టుకొస్తున్నాయి. ఆకాశం నాకు మరీ దగ్గరయినట్టుగా వుంది.

శ్రీవాత్సవ, రేణుకలను రైలెక్కించాను. కాటేజీకి తిరిగి వచ్చాను.

ఉదయం గడిచిపోతుంది. మధ్యాహ్నామూ గడిచిపోతుంది. పొద్దు తిరిగిపోతుంది. చీకటి విచ్చుకుంటుంది. రాత్రి చిక్కనయ్యాకా- ఈ లోయ సాక్షిగా, నక్షత్ర దీపాల సాక్షిగా, మంచుకురిసే ఆకాశం సాక్షిగా నేనా కొండశిఖరాన్ని అధిరోహిస్తాను. నా జీవితేచ్ఛనంతా ఒకేవొక్క గొంతుగా మార్చుకుని 'కరుణా' అని ఎలుగెత్తి పిలుస్తాను.

**అందుకోసమే నేను వుండిపోయాను.**

**అందుకోసమే నేను నిరీక్షిస్తాను.**